క్లుప్తంగా

వృద్ధాశ్రమంలో వైద్యశిబిరం



జనగామ రూరల్‌ : ప్రపంచ ఫిజియోథెరపి డే సందర్భంగా పట్టణంలోని కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా లయన్స్‌ క్లబ్‌ బిబాయిజ్‌ అధ్యక్షుడు ఫిజియోథెరఫిస్ట్‌ డి.శివశంకర్‌రావు మాట్లాడారు. ఆశ్రమంలోని వారికి షుగర్‌, బీపీ, ఇతర పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రసాద్‌, దేవేందర్‌, వసుమతి, అనిత, లయన్స్‌ క్లబ్‌ ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నదానం



స్టేషన్‌ఘన్‌పూర్‌ : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని శివునిపల్లిలో నగరేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద వ్యాపారవేత్త పార్శి కృష్ణారావు–లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా బరోడాబ్యాంకు వద్ద గణేష్‌ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

హర్షణీయం

రఘునాథపల్లి : సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో రూ.90 కోట్ల బకాయిలు విడుదల చేయడంపై మండలంలోని పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు కరిమికొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేనేత కుటుంబాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నేడు (సోమవారం) హైదరాబాద్‌లో నిర్వహించే చేనేత కార్మికుల సభకు తరలి వెళ్లేందుకు మండల కేంద్రంలోని బస్టాండ్‌ వద్ద ఉచిత బస్సులు అందుబాటులో ఉంటాయని, పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

పోచమ్మకు బోనాలు



లింగాలఘణపురం : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం పద్మశాలీలు పోచమ్మకు బోనాలు చేశారు. వినాయక చవితి మరుసటి రోజు పద్మశాలీలు పోచమ్మకు బోనాలు చేయడం సాంప్రదాయం. ఈ నేపథ్యంలో అన్ని గ్రామాల్లోని పద్మశాలీలు బోనాలు చేసి డోలు వాయిద్యాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్‌ : మండలంలోని రాఘవాపూర్‌లో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్‌ కమిటీనిఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా సింగపురం జగన్‌, గుర్రం యాదగిరి, కమిటీ అధ్యక్షుడిగా గుర్రపు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా సింగపురం రామస్వామి, కోశాధికారిగా ఎడెల్లి ఐలయ్య, కార్యదర్శిగా సింగపురం స్వామి, గాదెపాక కుమార్‌, ప్రచార కార్యదర్శిగా మేడ సలీం, కమిటీ సభ్యులుగా మారపాక రాజు, సింగపురం హరిబాబు, రాంబాబు, కుమార్‌ ఎన్నికయ్యారు.

మజీద్‌–ఏ–హైదర్‌ గుండ్లగడ్డ కమిటీ..



ఎండీ ఖాదర్‌ షరీఫ్‌



జహంగీర్‌

జనగామ : జనగామలోని గుండ్లగడ్డ మజీద్‌–ఏ–హైదర్‌ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఎండీ ఖాదర్‌ షరీఫ్‌, కార్యదర్శిగా ఎండీ జహంగీర్‌, కోశాధికారిగా ఎండీ ఖాసింను ఎన్నుకున్నారు.

పీఎస్‌ హెచ్‌ఎం అసోసియేషన్‌ అడ్‌హక్‌..

జనగామ రూరల్‌: తెలంగాణ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్‌ జిల్లా అడ్‌హక్‌ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దూడల రమేష్‌, అధ్యక్షుడిగా రేణుకుంట్ల మురళి, ఉపాధ్యక్షుడిగా చిర్ర సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెలుపుల చంద్రం, కార్యదర్శిగా తుంగ సారయ్య, కోశాధికారిగాశ్రీధర్‌ ఎన్నికయ్యారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

చిల్పూరు : నిషేధిత గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్న భూక్య వెంకటేశ్వర్లును పట్టుకుని అతని వద్ద నుంచి రూ.10,702 విలువైన గుట్కా పాక్యెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్‌ తెలిపారు. ఈ మేరకు దేశాయి తండా సమీపంలో శనివారం ఏఎస్సై జయకుమార్‌, కానిస్టేబుల్‌ వీరన్న వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న వెంకటేశ్వర్లును తనిఖీ చేయగా గుట్కా ప్యాకెట్లు లభించాయన్నారు. ఎక్కడి నుంచి తెస్తున్నావని ప్రశ్నించగా స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన శేఖర్‌ అనేవ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసి తీసుకు వస్తున్నట్లు తెలిపాడు. అతనిపై కేసు నమోదు చేసి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పాలకుర్తి టౌన్‌: రాజీవ్‌చౌరస్తాలో పూజలు చేస్తున్న భక్తులు



స్టేషన్‌ఘన్‌పూర్‌: జై గణేశ్‌ కురుమ యూత్‌ ఆధ్వర్యంలో..



రఘునాథపల్లిలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు



గణపతి నవరాత్రోత్సవాలు షురూ

వినాయక చవితి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని వాడవాడలా వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో వివిధ రూపాల్లో ఉన్న గణనాథుల విగ్రహాలను నిర్వాహకులు ప్రతిష్ఠించారు. గణేశ్‌ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పత్తి, మారెడుకాయతో పాటు వివిధ రకాల పత్రిలతో (ఆకులు) పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై గణపతికి విశిష్ట పూజలు చేపట్టగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. **–సాక్షి నెట్‌వర్క్‌**



జనగామ: గణనాథుడికి పూజలు చేస్తున్న సాయినగర్‌ కాలనీ వాసులు



నర్మెట: రాక్‌స్టార్‌ ఫ్రెండ్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి, శివాజీ విగ్రహాలు



చిల్పూరు: పూజలో పాల్గొన్న సీఐ, ఎస్సై



దేవరుప్పుల: ప్రశాంతి విద్యానికేతన్‌లో ..



స్టేషన్‌ఘన్‌పూర్‌: శివునిపల్లిలో..



జనగామ: కూరగాయల మార్కెట్‌ ఆవరణలో..



జనగామ: 27వ వార్డులో..



జనగామ: వినాయక ఆలయంలో..



కొడకండ్లలో..



లింగాలఘణపురం మండల కేంద్రంలో..



తరిగొప్పుల: గణేశ్‌ యూత్‌ ఆధ్వర్యంలో..



బచ్చన్నపేట: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



స్టేషన్‌ఘన్‌పూర్‌: ముదిరాజ్‌ కాలనీలో..

అమరుల త్యాగాలను మరవద్దు

● సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



హన్మంతాపూర్‌లో మాట్లాడుతున్న కనకారెడ్డి

నర్మెట : తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను మరచిపోలేమని వారి ఆశయసాధనకు అరుణ పతాకం నీడలో ఉద్యమాలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హన్మంతాపూర్‌లో మాచర్ల యాదగిరి స్మారక స్థూపం వద్ద ఇరుగు కృష్ణమూర్తి ఆదివారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రజాకార్లకు, భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా సాగిన పోరాట ఫలితంగానే భూములు దక్కడంతోపాటు వెట్టి చాకిరి నుంచి విముక్తి లభించిందన్నారు. 17న జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాచర్ల వెంకట రాజు, సురేష్‌, ధర్మబిక్షం, రాజు, పోరాట యోధుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శౌర్య యాత్రను జయప్రదం చేయండి

దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్‌ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మరణ కోసం మండల వ్యాప్తంగా నేడు తలపెట్టిన శౌర్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేశ్‌ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన దేవరుప్పులలో విలేకరులతో మాట్లాడారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్‌ మండలంలోని ఇప్పగూడెంలో ప్రజానాట్యమండలి, సీపీఎం ఆధ్వర్యంలో రేపు (మంగళవారం) నిర్వహించనున్న రైతాంగ సాయుధ పోరాట యోధుల శౌర్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేశ్‌ కోరారు.

సైబర్‌ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి : సైబర్‌ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జనగామ రూరల్‌ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం సర్కిల్‌ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సైబర్‌ నేరాలపై ఇంట్లో కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. గుర్తు తెలియని కాల్స్‌ లిఫ్ట్‌చేయొద్దని, తెలియని వ్యక్తి అకౌంట్‌ నంబర్‌ ఇస్తే ఆ అకౌంట్‌లో డబ్బులు పంపొద్దన్నారు. తెలియని లింక్స్‌ క్లిక్‌ చేయకూడదని సీఐ పేర్కొన్నారు.

బియ్యం.. గుడుంబా సామగ్రి పట్టివేత

దేవరుప్పుల : రేషన్‌ బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్లు తెలియడంతో అక్కడికి వెళ్లిన పోలీసులకు అనూహ్యంగా గుడుంబా తయారీ సామగ్రి లభ్యమైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సృజన్‌కుమార్‌ కథనం మేరకు.. మండల కేంద్రం నుంచి ధర్మాపురం వెళ్లే దారిలో దేవరుప్పుల తండాకు చెందిన బోడ రాములు ఇంట్లో అక్రమంగా రేషన్‌ బియ్యం నిల్వచేశారనే సమాచారం అందింది. ఈమేరకు అక్కడ తనిఖీ చేయగా రేషన్‌ బియ్యంతో పాటు గుడంబా తయారీ సామగ్రి లభించిందన్నారు. ఈ సందర్భంగా 30 క్వింటాల్ల రేషన్‌ బియ్యంతోపాటు 150 లీటర్ల బెల్లం పానకం, 30 కిలోల పటిక, 20 కిలోల బెల్లం లభించిందన్నారు. అక్రమ రేషన్‌ బియ్యం నిల్వ చేసిన బోడ రాములుపై కేసు నమోదు చేసి గుడుంబా తయారీ విషయమై చర్యల కోసం ఎక్సైజ్‌ పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు.ఎస్సై వెంట కానిస్టేబుల్‌ యాకేష్‌, మసూద్‌ ఉన్నారు.



పట్టుబడిన రేషన్‌బియ్యం, గుడుంబా తయారీ సామగ్రితో రాములు

వెల్లివిరిసిన మతసామరస్యం



పూజలో పాల్గొన్న యాకూబ్‌ కుటుంబ సభ్యులు

జనగామ రూరల్‌: వినాయక చవితిని పురస్కరించుకుని శనివారం మండలంలోని గానుగుపహాడ్‌లో ముస్లిం యువకుడు ఎండీ యాకూబ్‌ విగ్రహాన్ని అందజేశాడు. మత సామరస్యంతో అందరు కలిసి మెలసి ఉండాలని, కులమతాలకు అతీతంగా విగ్రహాన్ని అందించడం పాటు తన వంతు సహాయంగా గ్రామానికి సేవ చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. కుటుంబ సభ్యులతో వినాయక మండపానికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రఘునాథపల్లి: ఖిలాషాపూర్‌..



జనగామ రూరల్‌: 2013-14 బ్యాచ్‌ విద్యార్థులు

రఘునాథపల్లి : మండలంలోని ఖిలాషాపూర్‌ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999–2004 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో కలుసుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత బాల్యస్నేహితులంతా కలిసి పాఠశాలకు చేరుకొని ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిస్తూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. తమకు పాఠాలు బోధించిన గురువులు జయమ్మ, రాంధన్‌, శారద, రాజయ్య, మోజెస్‌, శ్రీను, విద్యానంద్‌, జ్ఞానేశ్వర్‌, శ్రీధర్‌, ఉపేందర్‌, చంద్రమోహన్‌రెడ్డి, పవన్‌కుమార్‌, ప్రవీణ్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యుల వివరా లు చెబుతూ పరిచయ కార్యక్రమం చేపట్టారు. హెచ్‌ఎం భారతరవీందర్‌, విద్యార్థులు వే ణుకుమార్‌, ఉడుత శ్రీనివాస్‌, మహేందర్‌, కుడికాల రాజశేఖర్‌, కె. రాజశేఖర్‌, లవకుమార్‌, సంజీవ, శంకర్‌, సమత, ప్రవళిక, రజిని, మ యూరి, ఉమ, స్వప్న, రేణుక, రజిని, కనకరాజు, భాస్కర్‌, శేఖర్‌, యాదగిరి పాల్గొన్నారు.

ధర్మకంచ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

జనగామ రూరల్‌ : పట్టణంలోని ధర్మకంచ జెడ్పీ ఉన్నత పాఠశాల 2013–14 పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



స్టేషన్‌ఘన్‌పూర్‌: మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గుప్తా



జనగామలో..

స్టేషన్‌ఘన్‌పూర్‌ : వినాయకచవితి పర్వదినం సందర్భంగా డివిజన్‌ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గన్ను శ్రీనివాస్‌గుప్తా–సునీత దంపతులు భక్తులకు ఉచితంగా మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. గణపయ్య ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడంతో పలువురు భక్తులు విగ్రహాలను తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందులో భాగంగా తనవంతుగా భక్తులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

వాడ వాడలా గణపయ్య పూజలు

జనగామ : జనగామ పట్టణంలోని గణపతి మండపాల వద్ద రెండో రోజు పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాణాపురం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్‌ రామిని శ్రీనివాస్‌, బిజ్జాల నవీన్‌ కుమార్‌, శంకేశపు మోహన్‌, రఘోత్తం రెడ్డి, ప్రభాకర్‌ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. స్థానిక హర్షనగర్‌ కాలనీ, లయన్స్‌ క్లబ్‌ సూర్య జనగామ రీజినల్‌ చైర్‌ పర్సన్‌ చందుపట్ల రవీందర్‌ రెడ్డి, సతీమణి జయశ్రీ అన్నదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య మండలి, వాసవీ, వనితా క్లబ్‌ గ్రేటర్‌ జనగామ ఆధ్వర్యంలో తహసీల్దార్‌ కార్యాలయ ఆవరణలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పోకల జమున పంపిణీ చేశారు. పోకల లింగయ్య, జయహరి, పజ్జూరి గోపయ్య, మహంకాళి హరిచంద్రగుప్త, వరూధిని, రవీందర్‌, ప్రమోద్‌ కుమార్‌, మల్లికార్జున్‌, భిక్షపతి, మాశెట్టి రవీందర్‌, దారం నరసయ్య, ముక్కా ప్రకాష్‌ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌ రోడ్డు వేద పంచకర్మ వెల్‌నెస్‌ సెంటర్‌లో డాక్టర్‌ అంజిరెడ్డి, బాలాజీ నగర్‌లో మిత్ర బృందం ఆధ్వర్యంలో గణపతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

జనగామ రూరల్‌: ఉపాధ్యాయులు ఐక్యతతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందుంటుందని మాజీ ఎమ్మెల్సీ శ్రీపూల రవీందర్‌, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగలి మహిపాల్‌ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తులిప్స్‌ గ్రాండ్‌లో జిల్లా అధ్యక్షుడు కోల్ల మహిపాల్‌ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడికి సంఘం వెన్నుదన్నుగా ఉంటుందని, సంఘం ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో నల్లగొండ అధ్యక్ష కార్యదర్శులు ఫణికుమార్‌, నారాయణ రెడ్డి, 12 మండలాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కొడకండ్ల : మండలకేంద్రానికి చెందిన ఊరగొండ జగదీశ్‌ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని దాసరి కుల సంఘం ద్వారా రూ.11 వేలు ఆర్థికసాయం అందజేశారు. వెంకటేశ్వరస్వామి, మార్గం నరేష్‌, వేణుగోపాలస్వామి, సోమనర్సయ్య, వెంకటరమణ, కళ్యాణ్‌, సీతారామాంజనేయులు, సోమన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన పవర్‌లూమ్‌ కార్మికుడు రచ్చ శ్రీనివాస్‌ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా పద్మశాలీ మండల సంఘం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్‌ నాయకులతో కలిసి శ్రీనివాస్‌ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మెల్యే కడియం పరామర్శ

జఫర్‌గఢ్‌ : మండలంలోని తీగారం గ్రామానికి చెందిన ఉద్దమారి ప్రభాకర్‌ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ నాయకులతో కలసి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.5 వేల నగదు అందజేశారు.

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శ

బచ్చన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదివారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని బండనాగారం గ్రామంలో ఇజ్జగిరి బాలయ్య, చిన్నరామన్‌చర్లలో రిటైర్డ్‌ టీచర్‌ పిన్నింటి మాధవరెడ్డి మృతి చెందగా వారి అంత్యక్రియల లో పాల్గొన్నారు. అలాగే మండలంలోని గోపాల్‌నగర్‌కి చెందిన షాకీర్‌ మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్‌ పార్టీ నాయకులు జంగిటి విద్యానాథ్‌ ఆర్థికసాయాన్ని అందించారు.

తరిగొప్పుల : మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన జొన్నగోని సిద్దులు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. రూ.14 లక్షలు వైద్యఖర్చులు కావడంతో దాతల సాయం కోసం కుటుంబసభ్యులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని యూనిక్‌ యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో రూ.6వేలు నగదును ఆదివారం అందజేశారు.

గిరిప్రదక్షిణకు తరలిన భక్తులు

జనగామ : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రిలో స్వాతి నక్షత్రం సందర్భంగా ఆదివారం గిరిప్రదక్షిణ కు జనగామ నుంచి భక్తులు తరలి వెళ్లారు. మెట్ల మార్గంలో లక్ష్మీనర్సింహస్వామి స న్నిధిలో దీపం వెలిగించి ప్రదక్షిణ ప్రారంభించా రు.తెల్లవారు జామునే గిరిప్రదక్షిణ పూర్తి చేసి కా లి నడకన కొండపైకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నర్మెట : బొమ్మకూర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి బీఆర్‌ఎస్‌ తరిగొప్పుల, నర్మెట మండలాల కన్వీనర్‌ పెద్ది రాజిరెడ్డి రూ.25 వేలు విరాళంగా ఆదివారం అందజేశారు. బానోత్‌ శంకర్‌ నాయక్‌, పండుగ మల్లేష్‌, ఇట్టబోయిన రమేష్‌, మహేష్‌, రవి, కిష్టయ్య, భరత్‌, చంద్రమౌళి, రాజు, సంపత్‌, కరుణాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

శాంతిసమాజ ప్రదాత మేరీమాత

దేవరుప్పుల : శాంతిసమాజం కోసం దేవుడికి ప్రతిరూపమైన యేసుకు జన్మనిచ్చిన ప్రదాత మేరీమాత అని ఫాదర్‌ దిలీప్‌కుమార్‌ కొనియాడారు. మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో మేరీమాత జయంతిని పురస్కరించుకొని కరస్పాండెంటు జేసురాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నారుల సమక్షంలో కేక్‌కట్‌ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మతగురువులు, ఉపాధ్యాయులు, భక్తులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



నర్మెట: డిపాజిట్‌ బాండ్‌ను అందజేస్తున్న మిత్రులు



పాలకుర్తి టౌన్‌ : సాయం అందజేస్తున్న స్నేహితులు

నర్మెట : వెల్దండ గ్రామానికి చెందిన కాసర్ల రాజు ఇటీవల మృతిచెందాడు. కాగా 2000–01 బ్యాచ్‌ పదో తరగతి చదివిన స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాజు కుమారుడి పేరుతో బీమా చేసిన రూ.34,618ల ఎల్‌ఐసీ బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణం అబ్బయ్య, బైరగోని మోహన్‌, కొంపెల్లి భాస్కర్‌, పులిగిల్ల రాజు, గూటం విష్ణు, గుండెల్లి అంజయ్య, గోల్కొండ స్వామి, కొన్నె సంపత్‌ ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

పాలకుర్తి టౌన్‌ : మండల కేంద్రానికి చెందిన నసీమా ఇటీవల మృతి చెందింది. దీంతో నసీమా కుమారుడు మహ్మద్‌ యాకూబ్‌తో పాటు పదోతరగతి చదివిన స్నేహితులు ఆదివారం బాధితులను పరామర్శించారు. అనంతరం రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మిత్రులు గజ్జి సంతోష్‌కుమార్‌, లకావత్‌ మురహరి, గోనె దేవేందర్‌, జీడి నరేందర్‌, వంగ రవికుమార్‌, మహ్మద్‌ అజీం ఉన్నారు.

వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి



చిల్పూరు : జాతీయ రహదారిలోని యూటర్న్‌ల వద్ద వాహనదారులు జాగ్రత్తగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని రోడ్‌ సేఫ్టీ అథారిటీ అధికారులు శ్రీనివాస్‌రావు, నవీన్‌ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల నుంచి వంగాలపల్లి వరకు యూటర్న్‌ల వద్ద జరిగే ప్రమాదాలను జనగామ రూ రల్‌ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌ రెడ్డి, ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిలో వచ్చి, పోయే వాహనదారులు యూటర్న్‌లు తెలియక ఎక్కువ ప్రమాదాలు జరగుతున్నాయన్నారు. యూటర్న్‌ల సమీపంలో బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు.

ఆర్యవైశ్య మహాసభ నోటిఫికేషన్‌ విడుదల

జనగామ: ఆర్యవైశ్య మహాసభ జిల్లా 2024–26 ఎన్నికల నోటిఫికేషన్‌ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక నిర్వహణకు రాష్ట్ర అధ్యక్షుడి సూచన మేరకు ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు పార్శి కమల్‌ ఆదివారం ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ నెల 24 (మంగళ వారం)న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన 25న ఉపసంహరణ, అదే రోజు తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. 28వ తేదీ (శనివారం) రోజున ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల పోటీల్లో పాల్గొనే వారు షె డ్యూల్‌ ప్రకారం రాష్ట్ర నియమ, నిబంధనలను అనుసరించి పాల్గొన వచ్చన్నారు. జిల్లా కౌన్సిల్‌ సభ్యులు ఎన్నికల షెడ్యూల్‌లో పేర్కొన్న నిబంధనల మేరకు పాల్గొనాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్య వైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జైన రమేష్‌, కోశాధికారి అయిత బుచ్చి బాబు తదితరులు ఉన్నారు.